పత్రికాప్రకటన                                                        కాకినాడ, సెప్టెంబర్ 2, 2018.

జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా ఆదివారంనాడు కాకినాడ కలక్టరేట్ సమీపంలో గల ఇ.వి.యం. గొడౌన్‌ను సందర్శించి ఇవియం మరియు వివి పాట్స్ పరిశీలన చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ మాట్లాడుతూ ఇవియం ప్రాంగణంలో క్రింద, పై అంతస్తు, ముందు వెనుక 8 సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని డిఆర్ఓను ఆదేశించారు. ఈ నెల 10వ తేదీ నాటికి సిసి కెమెరాలతో పాటు ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా లోగో బోర్డు వ్రాసి ఇవియంప్రాంగణంలో ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని డిఆర్ఓకు సూచించారు. ఈ ఇవియం ప్రాంగణంలో పోలీస్ సెక్యూరిటీ ఉన్న అవుట్‌హౌస్‌ను పెంచి టాయిలెట్స్ నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ ప్రాంతంలో లైటింగ్, పార్కింగ్ ఏర్పాటు చేయాలని కలక్టర్  చెప్పారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, కాకినాడ అర్బన్ తహశిల్దార్ వరహాలయ్య, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ఎస్.రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )